జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 2 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 276 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:30 ၊ సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 8:27 ၊ చంద్రాస్తమయం: 7:12 తిథి: బహుళ విదియ ఉ. 7:42 వరకు, తదుపరి తదియ, నక్షత్రం: ఉత్తరాషాఢ ఉ. 8:27 వరకు, తదుపరి శ్రవణం, యోగం: వైధృతి సా. 4:19 వరకు, తదుపరి విష్కంభం, కరణం: గరజి ఉ. 7:42 వరకు, తదుపరి వణిజ రా. 8:18 వరకు, తదుపరి భద్ర

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

## భారీ వాహనాలను
# నిలిపివేయాలి



- విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు
- ఉదయం,సాయంత్రం వేళలో విద్యార్థుల రాకపోకలకు ఆటంకం
- తాండూర్ డిఎస్పి కి వినతి పత్రం సమర్పించిన పి ఆర్ టి యు సంఘం
- సానుకూలంగా స్పందించిన తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య



## హిమాయత్‌నగర్
## ఇళ్ల స్థలాల బాధితులకు
# బీఆర్ఎస్ అండ

- పొజిషన్ వచ్చే వరకు పోరాటానికి పూర్తి మద్దతు: కొంపల్లి అనంతరెడ్డి
- రిలే నిరాహార దీక్ష చేస్తున్న గ్రామస్థులకు సంఘీభావం
- పేదలకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తాం
- హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపు

## రామంతాపూర్
## పెద్ద చెరువు సుందరీకరణ పనులు



- పనుల పురోగతిని పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి
- మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, హబ్సీగూడ కాంగ్రెస్ పార్టీ వివిధ డివిజన్లకు చెందిన నేతలు
- అతి త్వరలోనే రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువులలోనూ అభివృద్ధి పనులకు శ్రీకారం

## స్టే ఉన్నా.. అధికారులు
# రాబందుల్లా వ్యవహరిస్తారా





- ఫార్మా ఫ్యూచర్ సిటీ బాధిత రైతుల ఆవేదన.. పోలీసుల జులుం.. ఫార్మా రైతుల ఆక్రందనలు
- రైతులకు అధికారులకు తీవ్ర వాగ్వాదం.. ఉద్రిక్తత
- పంట పెట్టుబడికి లక్షలు వెచ్చించాం.. ధ్వంసం చేస్తారా.?
- పేద రైతుల పంటలను నాశనం చేయడం బాధాకరం

# హిమాయత్‌నగర్ ఇళ్ల స్థలాల బాధితులకు బీఆర్ఎస్ అండ

**పొజిషన్ వచ్చే వరకు పోరాటానికి పూర్తి మద్దతు: కొంపల్లి అనంతరెడ్డి**

**రిలే నిరాహార దీక్ష చేస్తున్న గ్రామస్థులకు సంఘీభావం**

**పేదలకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తాం**

**హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపు**



**మొయినాబాద్, జూలై 01 ( ప్రజా జ్యోతి)** హిమాయత్‌నగర్ గ్రామంలో ఇళ్ల స్థలాల పొజిషన్ కోసం గత వారం రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న గ్రామస్థులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ సర్వే నంబర్ 151లో కొనసాగుతున్న ఆందోళన శిబిరాన్ని బుధవారం సందర్శించిన ఆయన, బాధిత గ్రామస్థులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా పేదలకు కనీస ఇళ్ల స్థలాల హక్కు పూర్తిగా అందకపోవడం బాధాకరమన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాల పొజిషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. గ్రామస్థులు ఐక్యంగా పోరాడితేనే తమ హక్కులను సాధించుకోగలరని, ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఉద్యమాన్ని కొనసాగించాలని సూచించారు. ప్రజాప్రతినిధులుగా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. పేదల సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ప్రజల తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు. రిలే నిరాహార దీక్షలో పాల్గొంటున్న గ్రామస్థులను నాయకులు పరామర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇళ్ల స్థలాల పొజిషన్ ఇవ్వాలని, లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి, కోట్ల నరోత్తం రెడ్డి, కొత్త నరసింహారెడ్డి, కొత్త మాణిక్‌రెడ్డి, ముదిగొండ శ్రీహరి యాదవ్, ముదిగొండ రవి యాదవ్, రవుఫ్, మండల లీగల్ సెల్ అధ్యక్షుడు సురేందర్ గౌడ్, యువజన నాయకుడు జల్లెల మల్లేష్ యాదవ్, పరమేష్, మోత్కుపల్లి సునీల్, కోమటి సాయిరాం గుప్తా, కుమ్మరి విఠల్, కట్టమీది శ్రీను, కరీం, గోపాల్ నాయక్‌తో పాటు హిమాయత్‌నగర్ గ్రామస్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు

**పనుల పురోగతిని పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి**

**మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, హబ్సీగూడ కాంగ్రెస్ పార్టీ వివిధ డివిజన్లకు చెందిన నేతలు**

**అతి త్వరలోనే రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువులలోనూ అభివృద్ధి పనులకు శ్రీకారం**





**ఉప్పల్,జులై1,(ప్రజాజ్యోతి)** హబ్సీగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువును ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. పెద్ద చెరువు ప్రాంతాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పనులతో ఏ ఒక్కరికీ నష్టం వాటిల్లదన్నారు. బతుకమ్మ కొలను,ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్ తదితర ఏర్పాట్లను చేయనున్నట్టుగా చెప్పారు. మొత్తం 18.23 ఎకరాల చెరువు చుట్టు పక్కల ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.19 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. నాచారంలోని పటేల్ కుంట చెరువు, రామంతాపూర్ లోని చిన్న చెరువుల అభివృద్ధి, సుందరికరణ పనులకు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే వాటిల్లోనూ ఇదే తరహాలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, హబ్సీగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రూ.19 కోట్ల తో చేపడుతున్న రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భారీగా నిధులు కేటాయించి, త్వరగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి, కృషి చేసిన ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి మా హబ్సీగూడ డివిజన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కంది ఆగి రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి,హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, నాయకులు చింతల బాబురావు, మురళీ కృష్ణ ముదిరాజ్, లక్ష్మా రెడ్డి, కిషన్ నాయక్, రాజు నాయక్, గుండు రాజన్న, మాలు నాయక్, ధర్మ రాజు, వాసు నాయక్, సుమన్ నాయక్, సాయి కిరణ్, శివ, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు. రామంతాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్, తోఫిక్, జలీల్ పాషా, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్, జరిపే శంకర్, పవన్, భాస్కర్, శాగ శ్రీధర్, గరిక సుధాకర్ , మల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ కప్పర సాయి, టిల్లు ముదిరాజ్, సంధ్యారాణి, అశోక్, సచిన్, సందీప్, రామరాజు, సంతోష్, గౌతం, భాను, కిషోర్ తో పాటు వివిధ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఉప్పల్ మాస్టర్‌చెఫ్ రెస్టారెంట్ పై ఆహార భద్రత శాఖ సంయుక్త తనిఖీలు, రూ.25,000 జరిమానా విధింపు








**ఉప్పల్,జులై 1, (ప్రజా జ్యోతి):** ఉప్పల్లోని మాస్టర్ చెఫ్ రెస్టారెంట్ పై ఆహార భద్రత శాఖ సంయుక్త తనిఖీలు, 25000 జరిమానా విధింపు, ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆహార భద్రత విభాగం (ఫుడ్ సేఫ్టీ వింగ్ ) అధికారులు బుధవారం ఉప్పల్ జోన్ పరిధిలోని ఉప్పల్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న వీ/o మాస్టర్ చెఫ్ రెస్టారంట్ లో ఆకస్మిక సంయుక్త తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా ఆహార భద్రతా ప్రమాణాలను ఉల్లంఘించినందుకు రూ.25,000 జరిమానా విధించగా, సంబంధిత యాజమాన్యానికి అధికారిక నోటీసు జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

తనిఖీలలో గుర్తించిన ప్రధాన లోపాలు:

1. స్టోర్ రూమ్ మరియు డైనింగ్ ఏరియాలో ఈగలు, బొద్దింకలు అధికంగా కనిపించడం.
2. మాంసాహార ఆహార పదార్థాలను తగిన ఉష్ణోగ్రతలు, పరిశుభ్రత ప్రమాణాలు లేకుండా నిల్వ చేయడం.
3. ఆహార పదార్థాలను మూతలు లేకుండా (ఉంకవర్డ్ ) ఉంచడం వల్ల క్రాస్ కంటామినేషన్‌కు అవకాశం ఉండటం.
4. రిఫ్రిజిరేటర్ల ఉష్ణోగ్రత రికార్డులు నిర్వహించకపోవడం.
5. ఆహారాన్ని తయారు చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం.
6. చెత్త బుట్టలను మూతలు లేకుండా ఉపయోగించడం.
7. స్టోర్ రూమ్ అత్యంత అపరిశుభ్రంగా ఉండటంతో పాటు, ఆహార పదార్థాల నిల్వకు ప్యాలెట్లు ఉపయోగించకపోవడం.
8. పెస్ట్ కంట్రోల్‌కు సంబంధించిన రికార్డులు నిర్వహించకపోవడం.
9. కొన్ని ఆహార పదార్థాలపై తప్పనిసరిగా ఉండాల్సిన లేబుళ్లు లేకపోవడం.

ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆహార భద్రతా నిబంధనలు పాటించని ఆహార వ్యాపార సంస్థలపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అలాగే, నగరంలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు ఇతర ఆహార వ్యాపార సంస్థలు ఫుడ్ సేఫ్టీ ఖఅస స్టాండర్డ్స్ యాక్ట్ , 2006 నిబంధనలను తప్పనిసరిగా పాటించి, పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాలని సూచించారు.

# పుట్టినరోజు సందర్భంగా.. జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న

**ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ ఎంపిటిసి దేవేందర్ యాదవ్**

**ఆలయ అర్చకులు దేవేందర్ యాదవ్ ను శాలువా,పూలమాలతో సత్కారం**



**కొత్తూర్ జులై 01 (ప్రజా జ్యోతి)** గద్వాల జిల్లా శ్రీ జోగులాంబ దేవి అమ్మవారిని పుట్టినరోజు సందర్భంగా..మాజీ ఎంపిటిసి బాతుక దేవేందర్ యాదవ్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ ఎంపిటిసి దేవేందర్ యాదవ్,జర్నలిస్ట్ మధుసూదన్ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు మాజీ ఎంపిటిసి దేవేందర్ యాదవ్ ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ అమ్మవారిని కోరుకున్నానని ఆయన వెల్లడించారు.

# కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్**

**తీగాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మామిడి నరేష్ గౌడ్**



**కొత్తూర్ జులై 01(ప్రజా జ్యోతి)** పార్టీ కోసం కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు.కొత్తూరు మండలంలోని తీగాపూర్ లో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో తీగాపూర్ గ్రామ నూతన కమిటీ వేశారు.గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మామిడి నరేష్ గౌడ్,ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్,గౌరవ అధ్యక్షుడిగా అనిల్,ప్రధాన కార్యదర్శిగా పబ్బే వెంకటేష్,కార్యదర్శిగా రాజు,రవి సహ కార్యదర్శిగా ప్రవీణ్ చిటికెల,రాజు,ప్రచార కార్యదర్శిగా బండారి మనోహర్,కోశాధికారిగా ఉదయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడు నరేష్ గౌడ్ మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని ఆయన అన్నారు.నాకు అవకాశం కల్పించిన మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ ఏన్యుమరేషన్ ఫారంలలో తప్పులు లేకుండా పూర్తి చేసి అందించాలి

**బూతు స్థాయి అధికారు లు ప్రతి ఇంటిని జాగ్రత్తగా వెరిఫై చేయాలి**

**సర్ సర్వేలో పారదర్శకంగా జాబితా రూపొందించేలా ఎన్నిక సంఘం కఠిన చర్యలు తీసుకోవాలి**

**బిజెపి సీనియర్ నాయకులు**

**ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**



**ఉప్పల్,జూలై 1,(ప్రజాజ్యోతి):** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సర్" ప్రక్రియలో భాగంగా బుధవారం బూత్ నెంబర్ 290, ప్రజాసేవకుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు జిహెచ్ఎంసి అధికారి బి ఎల్ ఓ మమత రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా బి ఎల్ ఏ 2 తాళ్ల బాలకృష్ణ గౌడ్ ఎన్యూమరేషన్ ఫారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ?ఓట్ల గల్లంతు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, గతంలో జరిగిన ఎన్నికల్లో పలువురి ఓట్లు సాంకేతిక కారణాల వల్ల లేదా బూత్‌ల మార్పు వల్ల గల్లంతయ్యాయని, ఈసారి ఎస్ఐఆర్ సర్వే ద్వారా అలా జరగకుండా బూత్ స్థాయి అధికారులు ( బి ఎల్ ఓ ) లు ప్రతి ఇంటినీ జాగ్రత్తగా వెరిఫై చేయాలని బూత్ స్థాయి అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు తమ వివరాలను సరిచూసుకోవాలని, ఎన్యూమరేషన్ ఫారాలను తప్పులు లేకుండా పూర్తి చేసి అందించాలని సూచిస్తున్నారు, అంతేకాకుండా ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఓటు హక్కు ఉండటం వంటి అక్రమాలకు తావులేకుండా, పారదర్శకంగా జాబితా రూపొందించేలా ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా అలీమ్ భాయ్

**శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్**



**ఉప్పల్,జులై1,(ప్రజాజ్యోతి):** ఇందిరా నగర్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అలీమ్ భాయ్ ని బి ఆర్ యస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ వారి కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా సాయిజన్ శేకర్ మాట్లాడుతూ నూతన అధ్యక్షుడి తో కలిసి ఇందిరానగర్ లో మిగిలిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో,చంద్రశేఖర్, టేకి రాజశేఖర్ పాండునాయక్, పెంటయ్య శ్రీనివాస్,అశోక్,తదితరులు పాల్గొన్నారు

# ఓటరు జాబితా సవరణలో ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలి

**.ప్రతి అర్హుడికి ఒకే ఓటు ఉండేలా అవగాహన కల్పించాలి: మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

**బూత్ ఇన్‌చార్జిల సమావేశంలో దిశానిర్దేశం**



**బోయిన్ పల్లి, జూలై 01.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని అస్మత్‌పేట్ ప్రాంతంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై బూత్ ఇన్‌చార్జిలతో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)తో కలిసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ప్రజలకు కల్పించాల్సిన అవగాహన, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులపై బూత్ ఇన్‌చార్జిలకు పలు సూచనలు చేశారు.ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని, ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని, డూప్లికేట్, అనర్హ ఓట్లను గుర్తించి తొలగించే ప్రక్రియలో బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని సూచించారు.ప్రజలకు ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితా సవరణపై అవగాహన కల్పించాలని, ఓటు మార్పులు, చిరునామా సవరణలు, కొత్త ఓటరు నమోదు వంటి అంశాల్లో అవసరమైన సహాయం అందించాలని బూత్ ఇన్‌చార్జిలకు దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పుల్లేకుండా రూపొందేందుకు ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్, డివిజన్ జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్ ముదిరాజ్, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు మీరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, సీనియర్ నాయకులు ముస్తఫా బాయ్, శ్రీశైలం చారి, రాజు గౌడ్, బాబా, సయ్యద్, ఇమ్రాన్, వెంకటేష్, అబ్బాస్, అశోక్, రహీం, ఇస్మాయిల్, నజ్జు, ఫహీం, మోహిన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ ఆధ్వర్యంలో వైద్యులకు ఘన సత్కారం



**బాలానగర్, జులై 01 (ప్రజా జ్యోతి)** :డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హెచ్.ఎ.ల్ మెడికల్ సెంటర్‌లో మెడికల్ చీఫ్ డా. సుమంత్ చంద్ర ని, అలాగే డాక్టర్లు డా.యమున వాణి, డా. నిఖిల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యునియన్ అధ్యక్షులు ఒ కన్వీనర్ వెంకటాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ , కర్క నాగరాజు, జాయింట్ సెక్రటరీలు వడ్డే నాగార్జున , నాగరాజు గతదితరులు పాల్గొన్నారు.
వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ల సేవలను కొనియాడుతూ, వారి అంకితభావానికి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు, డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

# తమ, తమ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని కలిసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు....



**కత్బుల్లాపూర్ జూన్ 1(ప్రజాజ్యోతి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్ -2 అధ్యక్షులు పీరా రెడ్డి, బాలయ్య నగర్ అధ్యక్షులు నగేష్, బిఆర్ఎస్ పార్టీ సుభాష్ నగర్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకులు అడప శేషు, ఎస్.ఆర్.నగర్ కు చెందిన సింహాచలంలు తమ, తమ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో కేక్ కట్ చేయించిన ఎమ్మెల్యే .... ప్రజా సంక్షేమంలో, కాలనీల అభివృద్ధిలో మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చింతల్ సర్కిల్ గణేష్ నగర్‌లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ...



**కత్బుల్లాపూర్ జూన్ 1(ప్రజాజ్యోతి)** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ చింతల్ సర్కిల్ పరిధిలోని గణేష్ నగర్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ అమ్మవారిని దర్శించుకున్నారు... అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు... ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, మూడు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమ్మవారి దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించి, వారి సేవా భావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లింగం యాదవ్, గెడ్డం రాజేందర్ రెడ్డి, దుర్గారావు,శరత్, బి.యాదగిరి, బాలకృష్ణ, వెంకటేష్ యాదవ్, నరసింహారెడ్డి తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంకుడుగుంతలతో భూగర్భజలాలు పెరుగుతాయి

పాపి రెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి)** : ఇంకుడుగుంతల ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయని పాపిరెడ్డినగర్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని రెయిన్బో పాఠశాలలో పాఠశాల కరెస్పాండంట్ విష్ణువర్ధన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇంకుడుగుంతలను, ఏబీ ఐ డిజిటల్ స్క్రీన్ ను చంద్రారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు ఆర్ భగవంత రెడ్డి, ఏ ప్రభాకర్ రెడ్డి, కనక రెడ్డి, డి తిరుపతిరెడ్డి, పండు గౌడ్, జీ వసంత రెడ్డి, గోపాల్, హెచ్ రాజ రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్ తోపాటుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలి

ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో పాల్గొన్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వాసుదేవ్



**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి)** : ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వాసుదేవ్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వాసుదేవ్ బి ఎల్ ఓ శైలజ తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం వరికుప్పల వాసుదేవ్ మాట్లాడుతూ18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని, ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారత్ రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తగా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ఇంటర్ విద్యార్థి మృతి

– చేవెళ్ల షాబాద్ చౌరస్తా వద్ద విషాదం



**చేవెళ్ల, జూలై 1(ప్రజా జ్యోతి):** ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని షాబాద్ చౌరస్తా వద్ద బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కందవాడ గ్రామానికి చెందిన శేరి సాత్విక్ రెడ్డి (19) స్వామి నారాయణ గురుకుల్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. రోజు మాదిరిగానే బుధవారం ఉదయం కళాశాలకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరి చేవెళ్లలోని షాబాద్ చౌరస్తా వద్ద రోడ్డు పక్కన వేచి ఉన్నాడు. అదే సమయంలో తాండూర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టీూ 09 8119) అదుపుతప్పి సాత్విక్ రెడ్డిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తగాయాలైన సాత్విక్‌ను వెంటనే చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడి బాబాయి శేరి సాయి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి..!

సర్పంచ్ జట్ట లావణ్య రమేష్

**నందిగామ, జూలై 01(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని మోత్కుల గూడా గ్రామంలో సర్పంచ్ జట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పరిశుద్ధంగా ఉండేందుకు చెత్తబుట్టలు పంపిణీ చేశామని అన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

–కేర్ హాస్పిటల్స్‌లో వైద్యులకు ఘన సత్కారం



**హైదరాబాద్, జూలై 01 (ప్రజా జ్యోతి)** : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్ తమ ఆస్పత్రులన్నింటిలో వైద్యులను ఘనంగా సత్కరించింది. రోగుల ప్రాణాలను కాపాడుతూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న వైద్యుల అంకితభావం, నిబద్ధత, కరుణకు గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విజయవంతమైన చికిత్స వెనుక వైద్యుల అనుభవం, అంకితభావం, సరైన నిర్ణయాలే ఉంటాయని అన్నారు. కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, ప్రెసిషన్ మెడిసిన్ వంటి సాంకేతికతలు అభివృద్ధి చెందినప్పటికీ వైద్యుడి అనుభవం, క్లినికల్ నిర్ణయం, మానవీయతకు ప్రత్యామ్నాయం లేదని పేర్కొన్నారు. ఈ ఏడాది జాతీయ వైద్యుల దినోత్సవం థీమ్ 'మాస్క్ వెనుక వైద్యులకు అండగా నిలిచేది ఎవరు? వైద్యుల శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యంపై దృష్టి సారిస్తోందని తెలిపారు. వైద్యుల సంక్షేమం, శిక్షణ, పరిశోధన, వృత్తిపరమైన అభివృద్ధికి కేర్ హాస్పిటల్స్ కట్టుబడి ఉందని వెల్లడించారు.

# కలెక్టర్ మనూ చౌదరి ఐఏఎస్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జులై1,(ప్రజాజ్యోతి)** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు,మౌలిక సదుపాయాల కల్పన పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై సమగ్రంగా చర్చించారు. నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలెక్టర్‌ను కోరారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ సహకరిస్తుందని కలెక్టర్ మనూ చౌదరి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలి

ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయి నగర్ కాలనీలో జరుగుతున్న సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. బూతు లెవెల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, రాజేష్ చంద్ర, పోశెట్టిగౌడ్, నవీన్ రెడ్డి, శ్రీధర్, తోట ప్రవీణ్, త్రినాథ్, సురభి రమేష్ రావు, సంతోష్ బిరాదర్, శేఖర్, రామరాజు, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# డా.బి.రవీందర్ నాయక్‌కు వైద్య శిరోమణి అవార్డు-26 ప్రదానం



**హైదరాబాద్, జూలై 01 (ప్రజా జ్యోతి)** : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కోటి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.బి.రవీందర్ నాయక్‌కు వైద్య శిరోమణి అవార్డు-26 ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా.బి.రవీందర్ నాయక్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.సి.రాయ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని రోగరహిత సమాజ నిర్మాణానికి వైద్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డా.రాజ్ నారాయణ ముదిరాజ్, ఓయూ జియోగ్రఫీ విభాగాధిపతి ప్రొ.డా.మహమ్మద్ అక్తర్ అలీ, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లయన్ ప్రేమ్ చంద్ జైన్ వైద్యుల సేవల ప్రాముఖ్యతను వివరించారు. గత 35 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహిస్తూ ప్రజారోగ్యానికి విశేష సేవలు అందించినందుకు డాక్టర్ రవీందర్ నాయక్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.పద్మజ, డా.శివ బాలాజీ, శశిశ్రీ, డా.సూపర్ నా, కె.రవీందర్, బిచ్చుకారి సూర్య, జి.వేణుగోపాల్, విద్యాసాగర్ పాల్గొని అభినందనలు తెలిపారు.

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరావుకు మిరియాల ప్రీతమ్ ఘన సన్మానం



**శేరిలింగంపల్లి, జులై 01 (ప్రజాజ్యోతి):** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ మెడికల్ ఆఫీసర్, ప్రముఖ జనరల్ ఫిజీషియన్, చందానగర్‌లోని విద్యా నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ...సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు ఎనలేనివని, తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న ప్రతి వైద్యుడు సమాజానికి నిజమైన సేవకుడని అన్నారు. ముఖ్యంగా డాక్టర్ నాగేశ్వరరావు ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో, మానవీయ దృక్పథంతో వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమని కొనియాడారు. ప్రజా సేవలో వైద్యుల పాత్రను ఎల్లప్పుడూ గౌరవిస్తామని, ఇలాంటి సేవాభావం కలిగిన వైద్యులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిరియాల యామిని, దివ్య తదితరులు పాల్గొని డాక్టర్ నాగేశ్వరరావు కి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.

# వైద్యులు దేవునితో సమానం... వైద్యుల సేవలు వెలకట్టలేనివి

మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్




**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి)** : కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ లో మూసా పేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూసాపేట లోని పలువురు వైద్యులను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిపించే దేవుళ్ళు వైద్యులు అని, వారిని గౌరవించుకోవాలని అన్నారు. వైద్యుల సేవలు వెలకట్టలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచశీల స్కూల్ కోరస్పాండంట్ డి. శ్రీనివాస్, డాక్టర్లు జీ. ఈశ్వర్, కిషోర్, వేణుగోపాల్, తిరుపతి, గిరిప్రసాద్, డిలిశ్వర్ రావు, ధనుజయ, కృష్ణ, డీ. ఈశ్వర్, రాంబాబు, జ్యోతి మెడికల్ శ్రీనివాస్, మానస ల్యాబ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు పట్టాలివ్వాలి

- ఇండ్ల స్థలాలు లేనివారికి స్థలాలు కేటాయించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**చేవెళ్ల జూలై 01(ప్రజా జ్యోతి):** గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, కార్యాలయం ఎదుట మహాధర్నా చేపట్టారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే.రామస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. చేవెళ్లలోని 75వ సర్వే నంబర్‌లో గత నాలుగేళ్లుగా గుడిసెలు వేసుకుని భూ పోరాటం చేస్తున్న గుడిసె వాసులకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. వారికి తాగునీరు, విద్యుత్, రోడ్లు, మొబైల్ టాయిలెట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడుస్తున్నా ఇండ్ల స్థలాలు లేని వారికి స్థలాలు ఇవ్వడం లేదని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వాల హయాంలో పట్టాలు పొందిన వారికి ఇప్పటికైనా ఇండ్ల స్థలాల పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం, శంకర్‌పల్లి మండల కార్యదర్శి సుధీర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, ఎండి మగబుల్ వడ్ల మంజుల అంజయ్య ఏఐటియుసి మండల అధ్యక్షుడు బాబురావు, శ్రీను, జలీల్, వెంకయ్య, రఘు, మధు, లలిత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం.. మహిళ మృతి



**కూకట్‌పల్లి, జూలై 01 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి జూనియర్ కళాశాల సమీపంలో బుధవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, స్కూటీ నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రగడ్డకు చెందిన కేసరి ఆనంద్ కుమార్ (60)కు మూసాపేట్ భవానీనగర్‌కు చెందిన జంగ్లి లక్ష్మి (50)తో గత కొన్నేళ్లుగా పరిచయం ఉంది. ఇటీవల అమీన్‌పూర్‌లోని ఓ హోటల్‌లో లక్ష్మి పనిలో చేరడంతో, ఆనంద్ కుమార్ ప్రతిరోజూ ఆమెను తన స్కూటీపై అమీన్‌పూర్‌కు తీసుకెళ్లి తిరిగి ఇంటికి తీసుకువచ్చేవారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం 7:45 గంటల సమయంలో మూసాపేట్ నుంచి అమీన్‌పూర్ వెళ్తుండగా, కూకట్‌పల్లి జూనియర్ కళాశాల సమీపంలో వెనుక నుంచి వచ్చిన ఎంఎల్‌ఆర్‌ఐటీ కళాశాలకు చెందిన బస్సు స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న జంగ్లి లక్ష్మి రోడ్డుపై పడిపోయి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్కూటీ నడుపుతున్న ఆనంద్ కుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ గడుపు కృష్ణ వాహనాన్ని అధిక వేగంతో, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. బస్సు డ్రైవర్‌పై సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# శరత్ సిటీ క్యాపిటల్ మాల్ వద్ద ట్రాఫిక్ మెరుగుదల కోసం సంయుక్త తనిఖీ



**శేరిలింగంపల్లి,జూలై 01 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్,కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసు, టౌన్ ప్లానింగ్,ఇంజినీరింగ్ విభాగాల సీనియర్ అధికారులతో కలిసి శరత్ సిటీ క్యాపిటల్ మాల్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని సమీక్షించి,వాహనాలు,పాదచారుల రాకపోకలను మెరుగుపరిచే చర్యలపై సంయుక్త క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాల మెరుగుదల,రహదారి విస్తరణ ద్వారా ట్రాఫిక్ బాటిల్‌నెక్‌ల తొలగింపు, అండర్‌పాస్ నిర్మాణ సాధ్యాసాధ్యాల పరిశీలన,పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు,ట్రాఫిక్ నిర్వహణ,పార్కింగ్ అమలు బలోపేతం,ఆమోదిత ప్రణాళికల ప్రకారం పార్కింగ్,యాక్సెస్ ఏర్పాట్ల సమీక్ష వంటి అంశాలను పరిశీలించారు.ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగుపరచేందుకు,పాదచారుల భద్రతను పెంపొందించేందుకు,ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేందుకు సంబంధిత శాఖలు సంయుక్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, సాధ్యమైన చర్యలను ప్రాధాన్యతతో చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

# మాదాపూర్ డివిజన్ శిల్పారామం ముందు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ

- ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు చడా వెంకట్ రెడ్డి, కె చందు యాదవ్



**శేరిలింగంపల్లి, జూలై 01 (ప్రజాజ్యోతి):** తెలంగాణ టూరిజం ఎంప్లాయిస్ సమస్యలు పరిష్కారానికై ఏఐటియుసి పోరాటం చేస్తామని కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం శిల్పారామం శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ శిల్పారామం నందు రాజమౌళి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంప్లాయిస్ యూనియన్ కాంట్రాక్ట్ అవుట్సోర్స్ అధ్యక్షతన బుధవారం శిల్పారామం ముందు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు చాడ వెంకటరెడ్డి మరొక ముఖ్య అతిథి విఎస్ బోస్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిల్పారామం లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఏఐటీయూసీ సంగం ముందుండి పనిచేస్తుందని భవిష్యత్తులో జరగబోయే తమ హక్కుల కోసం అందరూ కలిసి పని చేయాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కె.చందు యాదవ్,తుపాకుల రాములు,టి కృష్ణ, కనకయ్య,విజయ్ జె.శ్రీను,ప్రవీణ్ కుమార్, సూర్యం,జగదాంబ,సబ్బబేగం,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు

కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేసిన సీఐటీయూ నాయకులు



**మేడ్చల్, జులై 01(ప్రజాజ్యోతి):** సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు మేడ్చల్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్‌లతో పాటు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే చర్యలు చేపడుతోందని ఆరోపించారు. గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కొత్త విధానాలను అమలు చేయడం సరికాదన్నారు.ఉపాధి హామీ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు భరించాల్సి ఉండగా, కొత్త ప్రతిపాదనలో రాష్ట్రాలపై 60 శాతం, కేంద్రంపై 40 శాతం భారం మోపడం చట్ట స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామీణ ఉపాధి హామీ పనిదినాలను 200 రోజులకు పెంచాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేసి కార్మిక హక్కులను పరిరక్షించాలని, 12 గంటల పని విధానం కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు.ఈ డిమాండ్లతో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ మండల నాయకులు ఎన్. మల్లేష్, సీహెచ్. ప్రవీణ్, ఎన్. మహేష్, ఎం. రాము, డి. రవి, ఎం. నాగరాజ్, ఎన్. నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను కలిసిన మేడ్చల్ బిఆర్ఎస్ నాయకులు




**మేడ్చల్, జులై 01(ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బుధవారం మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి దర్శనం చేసుకున్న మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నగరంలోని పార్టీ కార్యాలయంలో కలిసి స్వామి వారి ప్రసాదం అందజేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. మేడ్చల్ నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధి పై భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ లను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై బిఆర్ఎస్ నాయకులు చొరవ చూపి, ప్రజలకు అవగాహన కలిగిస్తూ, ఎలాంటి తప్పులు జరగకుండా చూస్తూ విజయవంతం అయ్యేలా చూడాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలవద్దకు తీసుకెళ్లి, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పథకాలను గుర్తు చేయాలన్నారు.

# గుంతల రోడ్లతో వాహనదారుల ఇక్కట్లు

- నరకం చూస్తున్నామంటున్న వాహనదారులు




**మేడ్చల్, జూలై 1(ప్రజాజ్యోతి):** మేడ్చల్ చెక్‌పోస్ట్ నుంచి మజీద్‌పూర్ రోడ్డు జాతీయ రహదారి వరకు రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ గుంతలు, దెబ్బతిన్న రోడ్డు కారణంగా ప్రయాణం నరకప్రాయంగా మారిందని స్థానికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణించే ఈ ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడటంతో వాహనాలు నెమ్మదిగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు కనిపించక ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు దెబ్బతినడంతో వాహనాల సస్పెన్షన్, టైర్లు, ఇతర విడిభాగాలు తరచూ దెబ్బతింటున్నాయని, మరమ్మత్తుల కోసం అదనపు ఖర్చు భరించాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. ట్రాఫిక్ కూడా తరచూ నిలిచిపోవడంతో ప్రయాణ సమయం పెరుగుతోందని అంటున్నారు.ఇంతటి సమస్య నెలకొన్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా శాశ్వత చర్యలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు.మేడ్చల్ చెక్‌పోస్ట్ నుంచి మజీద్‌పూర్ వరకు ఉన్న రహదారిని వెంటనే మరమ్మతు చేసి, గుంతలను పూడ్చి, శాశ్వతంగా నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు, వాహనదారులు ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలోపు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎస్‌బిఐ 71వ బ్యాంక్ డేను పురస్కరించుకుని భారీ సామాజిక సేవా కార్యక్రమాలు సన్మానాలు

**శేరిలింగంపల్లి, జూలై 01 (ప్రజాజ్యోతి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తన 71వ బ్యాంక్ డేను ఘనంగా నిర్వహించింది. ఏడు దశాబ్దాలకు పైగా విశ్వాసం,ఆర్థిక సమగ్రత,దేశ నిర్మాణంలో తన పాత్రను మరోసారి పునరుద్ఘాటించింది. ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్కిల్ మేనేజ్‌మెంట్ కమిటీ (సీఎంసీ), విశిష్ట అతిథులు, ఉద్యోగులు పాల్గొని బ్యాంక్ గొప్ప చరిత్రను స్మరించుకుంటూ సామాజిక బాధ్యతల పట్ల తమ నిబద్ధతను వ్యక్తం చేశారు.కార్యక్రమానికి హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) శ్రీ నీలేష్ ద్వివేది అధ్యక్షత వహించారు. జనరల్ మేనేజర్లు శ్రీ సతీష్ కుమార్ (నెట్‌వర్క్-××),విజయ్ ప్రతాప్ (నెట్‌వర్క్-×), ఆర్. గణేష్ (సీసీజీఆర్ఓ) పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ డీజీఎం ఒ సీడీఓ సురజిత్ త్రిపాఠి అతిథులకు మొక్కల బొకేలు అందజేశారు. అనంతరం అందరూ కలిసి 71వ బ్యాంక్ డే ప్రతిజ్ఞను చేశారు.కార్పొరేట్ సామాజిక బాధ్యత.సమాజ అభివృద్ధికి తన కట్టుబాటును చాటుతూ ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ మూడు వాహనాలను విద్యా, సంక్షేమ సంస్థలకు విరాళంగా అందించింది. సాధన ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్పెషల్ చిల్డ్రన్ (సికింద్రాబాద్): ప్రత్యేక అవసరాలున్న చిన్నారుల రవాణా కోసం ప్రత్యేక మినీ వ్యాన్‌ను అందించింది.ఈ వాహనాన్ని మధుసూదన్ రెడ్డి స్వీకరించారు.దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు,అధ్యాపకుల రాకపోకలకు ఉపయోగపడే 52 సీట్ల బస్సును అందించింది. ఈ బస్సు తాళాలను చైర్‌పర్సన్ డాక్టర్ జి.ఎల్.కె. దుర్గ, ప్రిన్సిపాల్ మిస్ శ్రావ్య స్పందన స్వీకరించారు.ఈ వాహనాలను




ఎస్‌బీఐ ఉన్నతాధికారులు జెండా ఊపి ప్రారంభించారు.

వైద్య, ఆర్థిక రంగ నిపుణులకు సన్మానం జాతీయ డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా ఎస్‌బీఐ వివిధ రంగాల నిపుణులను ఘనంగా సన్మానించింది.జాతీయ డాక్టర్స్ డే ఎస్‌బీఐ కుటుంబానికి ఆరోగ్య సేవలు అందించిన 11 మంది బ్యాంక్ మెడికల్ ఆఫీసర్లు, వైద్య నిపుణులు, ఆరోగ్య సలహాదారులను సీఎంసీ సభ్యులు సత్కరించారు.చార్టర్డ్ అకౌంటెంట్స్ డే, ప్రముఖ ఆడిటర్లు సీఎస్ఆర్ మూర్తి, డి. విజయ్ కుమార్లను సీజీఎం నీలేష్ ద్వివేది సన్మానించారు.బ్యాంక్‌తో వారి దీర్ఘకాల అనుబంధం,ఆర్థిక సలహాలు,విలువైన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.చివరగా డీజీఎం ఒ సీడీఓ సురజిత్ త్రిపాఠి కృతజ్ఞతలు తెలియజేయడంతో 71వ బ్యాంక్ డే ఉదయపు కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

# కొండకల్ ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు బ్యాగ్స్ స్టడీ మెటీరియల్ అందించిన నందమూరి జానకిరామ్ ట్రస్ట్...







**శంకర్ పల్లి; జూలై 01( ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని కొండకల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నందమూరి జానకిరామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండకల్ ప్రైమరీ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ మరియు పెన్నులు స్టడీ మెటీరియల్స్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నందమూరి దీపిక జానకిరామ్ మాట్లాడుతూ... కీర్తిశేషులు నందమూరి జానకిరామ్ సేవ భావాలు చిరస్థాయిగా నిలిచేలా నందమూరి జానకిరామ్ ట్రస్టు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రతి బాలికకి విద్య ప్రోత్సాహము, పేద విద్యార్థులకు విద్య సహకారము, చిన్నారుల సంక్షేమము, దివ్యాంగులకు చేయూతనిచ్చే సహకారం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు అభివృద్ధి చేయుట, ఇటువంటి అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నామని చెప్పారు. నందమూరి కుటుంబం ఆశీస్సులు నాకు ఎల్లప్పుడూ ఉన్నాయన్నారు. ఆశీర్వాదాల వల్ల నేను ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకు వెళ్లడానికి ధైర్యాన్ని, ప్రోత్సాహాన్ని, బాధ్యతని కలిగిస్తుందని తెలిపారు. నందమూరి పేరు జ్ఞాపకమే కాకుండా వారి సేవ కార్యక్రమాలను మరింత విస్తరింప చేయాలనే సంకల్పంతో ఈ ప్రయాణాన్ని మొదలు పెట్టామని అన్నారు. మానవత్వం, సేవ తత్వం ఒక స్ఫూర్తి, ప్రతి ఒక్క బాలిక చదువుకోవాలి, ప్రతి ఒక్క పేద విద్యార్థికి మంచి అవకాశం దక్కాలి, ప్రతి విద్యార్థికి చేయూతను అందివ్వాలి, ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా నిలబడాలి, ప్రతి అవసరమైన కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలి. అలా ఎన్నో సహకారాలు అందించడమే నందమూరి జానకిరామ్ ట్రస్టు ముఖ్య ఉద్దేశమని అన్నారు, అందరి సహాయ సహకారాలు కూడా ఉండాలని మరి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని. మరి ఎన్నో జీవితాలలో వెలుగులు నింపాలని మరింత విస్తరింప చేయడమే ఈ ట్రస్టు సంకల్పం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాకల్ గ్రామ సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూరీ దర్శనం.. తిరుగు ప్రయాణంలో మిస్టరీ!

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద యువకుడు అదృశ్యం

## స్నేహితులతో వచ్చిన ఆనంద్ ఆచూకీ కోసం గాలింపు



**చేవెళ్ల జూలై 01(ప్రజా జ్యోతి):** పూరీ జగన్నాథుడి దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణమైన ఓ యువకుడు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలం బుల్కాపూర్ గ్రామానికి చెందిన ప్రభాకర్ లక్ష్మి దంపతుల కొడుకు మాల ఆనంద్ (26) కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఆనంద్ తన స్నేహితులతో కలిసి ఒడిశా వెళ్లి సహోద్యోగి వివాహానికి హాజరయ్యాడు. అనంతరం పూరీ జగన్నాథ ఆలయాన్ని దర్శించుకుని ఈ నెల 30న ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్ సమీపంలోని పార్సిల్ ఆఫీస్ లేన్‌లోని ఆల్ఫా హోటల్ వద్ద స్నేహితులతో కలిసి అల్పాహారం చేశాడు. అనంతరం దర్గాహ్ సమీపానికి వెళ్లిన ఆనంద్ తిరిగి రాకపోవడంతో స్నేహితులు కంగారుపడ్డారు. ఎంత వెతికినా జాడ లేకపోవడంతో రైల్వే స్టేషన్ పరిసరాలు, సమీప ప్రాంతాలు, రోడ్లు, దుకాణాలు, బస్‌స్టాప్‌ల వద్ద గాలించారు. ఆనంద్ ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ రావడంతో చివరకు పోలీసులను ఆశ్రయించారు. సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఫిర్యాదు స్వీకరించి యువకుడి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు. ఆనంద్ గుర్తులు:

వయసు: 26 సంవత్సరాలు

ఎత్తు: 5.4 అడుగులు

రంగు: గోధుమ వర్ణం

జుట్టు, కళ్ళు: నలుపు

దుస్తులు: తెలుపు-పసుపు రంగు గీతల హాఫ్ షర్ట్, నలుపు రంగు షార్ట్

ఆనంద్ ఆచూకీ తెలిసిన వారు మార్కెట్ పోలీస్ స్టేషన్‌కు లేదా 8074095773 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదల పాలిట వరం.

## అలియాబాద్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి

**శామీర్ పేట్, జూలై 01,(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల పాలిట వరం లాంటిదని అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు లో గాదె మంజుల శ్రీనివాస్ కు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, ముఖ్యఅతిధిగా విచ్చేసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి కల నెరవేర్చుకుంటున్నారన్నారు.



ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సామల జశ్వంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏళ్ళ మల్లేష్, నాయకులు అబ్బా గౌని భాస్కర్ గౌడ్, మేడి మల్లేష్,యాదగిరి, కోడూరు దినేష్, చిలుగురి మల్లేష్, బండారి బాబు, నేమూరి రాంప్రసాద్, జమాల్పూర్ బన్సీలాల్, ముద్దం వీరారెడ్డి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మేకల మందపై కుక్కల దాడి..!

- 18 మేకలు మృతి.. ప్రాణభయంతో పరుగులు తీసిన గొర్రెలు
- వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్.. కౌన్సిలర్
- ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని హామీ





**చేవెళ్ల జూలై 01(ప్రజా జ్యోతి):**ఒవీధి కుక్కల గుంపు మేకల మందపై దాడి చేయడంతో 18 మేకలు మృతి చెందిన ఘటన చేవెళ్ల మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి చేవెళ్ల మున్సిపల్ కు చెందిన రైతు కిష్టయ్యకు చెందిన మేకల మందపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. ఈ దాడిలో 18 మేకలు మృతి చెందగా.. మందలో ఉన్న సుమారు 200 గొర్రెలు ప్రాణభయంతో అక్కడి నుంచి తప్పించుకుని గ్రామంలోని కిష్టయ్య ఇంటి వద్దకు చేరుకున్నాయి. ఉదయం ఘటనను గుర్తించిన రైతు కిష్టయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్‌రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించి బాధిత రైతు కిష్టయ్యను పరామర్శించారు. మేకల నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్న వారు.. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం -- 129 సూరారం డివిజన్ (టీ ఏస్ ఐ ఐ సి)కాలనీలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఏస్ ఐ ఆర్) వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్నాను.



**కత్బుల్లాపూర్ జూన్ 1(ప్రజాజ్యోతి)** ఈ సందర్భంగా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ కాలనీ అధ్యక్షులు నేతి రాజా, సంబంధిత (బి ఏల్ ఓ)లు, (బిఏల్ఏ) లుతో కలిసి బూత్‌లను సందర్శించి ఓటరు మహాశయులకు పేర్ల నమోదు, చిరునామా మార్పు, పేరు, వయస్సు తదితర వివరాల సవరణ, కొత్త ఓటరు నమోదు విధానం, అవసరమైన పత్రాలపై సమగ్ర అవగాహన కల్పించాము. అలాగే స్థానిక అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వెల్ఫేర్ కమిటీ సభ్యులు కలిసి (బి ఏల్ ఓ)లకు పూర్తి సహకారం అందించి ఎన??యూమరేషన్ ఫారాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశాము. ఇతర బస్తీల్లో నివసిస్తున్న ఓటర్ల వివరాల సేకరణలో కూడా ప్రతి ఒక్కరూ సహకరించి వెరిఫికేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ నాయకులు సాయిబాబా బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన తాడిబోయిన రామస్వామి

## -ఉత్తమ వైద్యులుగా డాక్టర్ శ్రీధర్ రెడ్డి ని సన్మానించారు

**శేరిలింగంపల్లి, జూలై 01 (ప్రజాజ్యోతి):**




జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో జాకీర్ హుస్సేన్ భవనములో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తాడి బోయిన రామస్వామి యాదవ్ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ స్మిత డెంటల్ వైద్యులు డాక్టర్ శ్రీధర్ రెడ్డిని ఉత్తమ వైద్యుడిగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి చేసిన సేవలను గుర్తించి అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి నందన్ రెడ్డి,డాక్టర్ సురేష్, డాక్టర్ రవీందర్ కుమార్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ జొన్నలగడ్డ అనురాధ, భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ విశ్రాంత ఉద్యోగి ప్రముఖ సంఘ సేవకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# స్టే ఉన్నా.. అధికారులు రాబందుల్లా వ్యవహరిస్తారా.?

ఫార్మా ఫ్యూచర్ సిటీ బాధిత రైతుల ఆవేదన

పోలీసుల జులుం.. ఫార్మా రైతుల ఆక్రందనలు

రైతులకు అధికారులకు తీవ్ర వాగ్వాదం.. ఉద్రిక్తత

పంట పెట్టుబడికి లక్షలు వెచ్చించాం.. ధ్వంసం చేస్తారా.?

పేద రైతుల పంటలను నాశనం చేయడం బాధాకరం





**యాచారం, జులై 01 (ప్రజాజ్యోతి):** ఫార్మా, ఫ్యూచర్ సిటీ కోసం సేకరిస్తున్న భూముల్లో మరో మారు అధికారుల, పోలీసుల జులుంతో రైతుల ఆక్రందనలు మిన్నంటాయి. కోర్టులో స్టే ఉన్న మేడిపల్లి ఫార్మా భూముల్లోకి టీజీఐఐసీ, రెవెన్యూ అధికారులు, పోలీసులు అక్రమంగా బలవంతంగా చొరబడి రైతుల పొలాల్లో పంటల్ని ధ్వంసం చేసి భూములను చదును చేశారు. కురుమిద్ద మరలకుంట తండా, మంగలిగడ్డ తండాలో రైతుల భూములు స్వాధీనం చేసుకోవడానికి అధికారులు వెళ్లారు. పంటల్ని ధ్వంసం చేయొద్దని రైతులు ఎంతగా వారించిన వినకుండా రైతులను పక్కకు నెట్టేసి.. వేసిన జొన్న పంటను జెసిబిలతో విధ్వంసం చేశారు. దీంతో రైతులకు పోలీసులకు మధ్య జరిగిన తీవ్ర వాగ్వాదం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసాయి. ఫార్మా రైతులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పంట వేసిన భూములు లోకి చొరబడి విధ్వంసకర చర్యలకు పాల్పడడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు స్టే ఉండగా అధికారులు భూముల్లోకి ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడడం చట్ట విరుద్ధమే అని ఆగ్రహించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఫార్మసిటీ పేరుతో రైతులు ఎంతగా తల్లడిల్లుతున్న రైతుల్ని అధికారులు, పోలీసులు రాబందుల్లాగా వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కోర్టు స్టే ఉండగా అధికారులు భూముల్లోకి ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడడం చట్ట విరుద్ధమే అని ఆగ్రహించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పేరుతో భూములు లాక్కునేలా రైతులపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కోర్టు స్టే వున్న భూముల్ని స్వాధీనం చేసుకోవద్దని అంతకన్నా ఎక్కువగా భూముల్లోకి అడుగు పెట్టొద్దని హెచ్చరించారు.

**చట్టాలను పాటించే వాళ్లే కోర్టు స్టేను ధిక్కరిస్తున్నారు**

కాంగ్రెస్ ప్రజాపాలనలో రైతులకు మేలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఇదేనా ప్రజాపాలన.? అధికారులు ఇష్టారాజ్యంగా భూముల్ని చదును చేస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయం, సమంజసం. రాజ్యాంగాన్ని రక్షిస్తామని చెబుతున్నారు. ఇక్కడ రక్షక భటులే భక్షక బటులు అయ్యారు. చట్టాలను పాటించే వాళ్లే కోర్టు స్టేను ధిక్కరిస్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వం కచ్చితంగా సమాధానం చెప్పాలి. రైతులకు క్షమాపణ చెప్పాలి. కలిగించిన నష్టానికి పూర్తి పరిహారం ఇవ్వాలి. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి.

ఫార్మా ఉద్యమ సమన్వయకర్త కవుల సరస్వతి

# చనిపోయిన గండయ్యతో రిజిస్ట్రేషన్ జరిగిందా? కొత్త ఆరోపణలు

సర్వే నెం.212 భూమిపై రెవెన్యూ రికార్డులు, కోర్టు తీర్పులపై చర్చ

1954 నుంచి 2026 వరకు యాజమాన్య మార్పులపై వివాదం

హైకోర్టు, క్రిమినల్ కోర్టును ఆశ్రయించిన గండయ్య వారసులు

పోలీసులు, రెవెన్యూ అధికారులు విచారణలో న్యాయపరమైన స్పష్టత కోసం ఎదురుచూపులు



**మొయినాబాద్: జూలై 01( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్ 212 భూమికి సంబంధించిన వివాదం మరోసారి చర్చనీయాంశమైంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ భూమి యాజమాన్య వివాదంలో రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, కోర్టు తీర్పులు, తదనంతర పరిపాలనా చర్యలు ప్రస్తుతం కీలకంగా మారాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఆరోపణలు ఈ వ్యవహారాన్ని మరింత వివాదాస్పదంగా మార్చాయి. అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం 1954--55 ఫసలీలో సర్వే నెం.212లోని 15 ఎకరాల 19 గుంటల భూమి చదువు కిష్టయ్య పేరిట పట్టాదారుగా నమోదైంది. అనంతరం ఆయన మరణంతో కుమారుడు చదువు గండయ్య పేరిట రెవెన్యూ రికార్డులు కొనసాగినట్లు తెలుస్తోంది. గండయ్య 1986లో ఐదు ఎకరాలు, 1988లో మరో రెండు ఎకరాల 20 గుంటల భూమిని హైదరాబాద్‌కు చెందిన శ్రీ రాఘవేంద్ర కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి రిజిస్టర్డ్ దస్తావేజుల ద్వారా విక్రయించినట్లు పత్రాలు సూచిస్తున్నాయి. 2002లో గండయ్య మరణించిన అనంతరం మిగిలిన భూమి ఆయన పేరిటనే రికార్డుల్లో కొనసాగినట్లు సమాచారం. తదనంతరం సొసైటీ సర్వే నంబర్లు 210, 211, 212లోని మొత్తం 16 ఎకరాల భూమిని గొట్టిముక్కల శ్రీనివాస్ రాజ్, సురేష్ రెడ్డిలకు విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. స్పెసిఫిక్ పర్ఫార్మెన్స్ దావాలో 2007లో కోర్టు అనుకూల తీర్పు ఇవ్వగా, 2011 జనవరి 18న కోర్టు ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ జరిగినట్లు రికార్డులు పేర్కొంటున్నాయి. అయితే, గండయ్య 2002లోనే మరణించినప్పటికీ అనంతర పరిణామాల్లో ఆయన పేరుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగినట్లు ఆరోపణలు రావడంతో వివాదం కొత్త మలుపు తిరిగింది. దీనిపై గండయ్య వారసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, తమ కుటుంబానికి సంబంధం లేని దావా ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టరాదని అధికారులకు లీగల్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

2025లో మిగిలిన భూమిని తమ పేరిట నమోదు చేయాలని చేసిన దరఖాస్తు, 2026లో ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డుల్లో జరిగిన మార్పులపై గండయ్య కుటుంబ సభ్యులు హైకోర్టుతో పాటు రాజేంద్రనగర్ క్రిమినల్ కోర్టును ఆశ్రయించారు. చీటింగ్, మోసం తదితర ఆరోపణలపై ప్రైవేట్ ఫిర్యాదు కూడా దాఖలు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వ్యవహారం పోలీసులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత న్యాయస్థానాల పరిధిలో విచారణలో ఉండగా, తుది న్యాయ తీర్పు అనంతరం భూమి యాజమాన్యంపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో మెగా వైద్య శిబిరం



**అల్వాల్, జూలై 1 (ప్రజా జ్యోతి)** అల్వాల్ మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ శ్రీమతి సుమతి ఆదేశాల మేరకు, డీసీపీ (ట్రాఫిక్-1 శ్రీ రాహుల్ రెడ్డి, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బుధవారం అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఎండ, వర్షం వంటి విభిన్న వాతావరణ పరిస్థితుల్లో గంటల తరబడి రోడ్లపై విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమించే ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ట్రిముల్‌ఘెర్రీ ట్రాఫిక్ ఏసీపీ శ్రీ జి. శంకర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రాఫిక్ పోలీసుల విధులు అత్యంత శారీరక శ్రమతో కూడుకున్నవని, విధులను సమర్థవంతంగా నిర్వహించాలంటే ప్రతి పోలీసు ఆరోగ్యంగా, దృఢమైన శారీరక సామర్థ్యంతో ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్వచ్ఛందంగా సేవలందించిన వైద్యులను ఏసీపీ జి. శంకర్ రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకర ఆసుపత్రికి చెందిన డాక్టర్ భవాని, ఎం. అంజి, శ్రీమతి నందిని, శ్రీమతి సౌజన్య, హీల్ టచ్ ఫిజియోథెరపీ, యాప్రాల్‌కు చెందిన డాక్టర్ ఎం.ఎస్. శ్రావణ్ కుమార్, రెటినోవా ఫౌండేషన్ (ప్లానెట్ ఆప్టిక్స్), ఈసీఐఎల్‌కు చెందిన శ్రీ కె. భరత్ కుమార్, పద్మ సాయి డెంటల్ క్లినిక్, సాకేత్, దమ్మాయిగూడకు చెందిన డాక్టర్ దినేష్, డాక్టర్ శ్రేయ సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, ఫిజియోథెరపీ సలహాలు, నేత్ర పరీక్షలు, దంత పరీక్షలు, ఆరోగ్య అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఈ సేవలను వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

కార్యక్రమం ముగింపులో పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలందించిన వైద్యులు, వైద్య బృందాలకు అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

# డీఎంహెచ్‌వోపై ఆందోళన.. సస్పెన్షన్‌కు డిమాండ్



**అల్వాల్, జూలై 1 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఎదుట బుధవారం స్థానికులు, తెలంగాణ ఉద్యమకారులు ఆందోళనకు దిగారు. డీఎంహెచ్‌వో ఉమాగౌరి తెలంగాణ ఉద్యమ నాయకుడు కోదండరాంను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

వివరాల్లోకి వెళితే.. సోమవారం అల్వాల్ పీహెచ్‌సీలో డాక్టర్లు ఆలస్యంగా విధులకు హాజరవుతున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో డీఎంహెచ్‌వో ఉమాగౌరి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి ఆసుపత్రిలో సిబ్బంది కొరత, వైద్యులు సమయానికి విధులకు రాకపోవడం వంటి సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అయితే, దీనిపై స్పందించిన డీఎంహెచ్‌వో "ఆసుపత్రి పరిస్థితుల గురించి మాకు తెలుసు. నాకు కోదండరాం, కేసీఆర్ తెలియదు. కలెక్టర్ మాత్రమే తెలుసు. ఆసుపత్రి మా ఇష్టం.. ఏం చేయాలో మేం చేస్తాం" అంటూ దురుసుగా సమాధానం ఇచ్చారని సురేందర్ రెడ్డి ఆరోపించారు. డీఎంహెచ్‌వో వ్యాఖ్యలు తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు, ఉద్యమకారులు పీహెచ్‌సీ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమ నాయకులను అవమానించిన డీఎంహెచ్‌వో ఉమాగౌరిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ఆమెను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.అవసరమైతే దీనిని ఇంకా పత్రికా శైలిలో మరింత సమతుల్యంగా (ఆరోపణలు అన్న

# కొండాపూర్‌లో నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన

-మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పర్యవేక్షణ



**శేరిలింగంపల్లి,జూలై 01 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ డివిజన్‌లోని ప్రేమ్ నగర్ బీ బ్లాక్‌లో కొనసాగుతున్న నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల నిర్మాణ పనులను కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ ప్రాంతంలో పాత డ్రైనేజీ లైన్లు దెబ్బతినడంతో గత కొంతకాలంగా డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు హమీద్ పటేల్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై వెంటనే స్పందించిన ఆయన హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిశీలించారు.అనంతరం పాత డ్రైనేజీ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల ప్రతిపాదనను సిద్ధం చేసి అధికారుల ద్వారా మంజూరు చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని,అవి పూర్తయితే డ్రైనేజీ సమస్యకు ఇక్కడ శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యన్, రూపారెడ్డి,డా. రమేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, మంగమ్మ,శ్రీనివాస్ రెడ్డి,అబేద్ అలీ,సంపత్, శేఖర్, రాము,చందు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ, బదిలీపై వెళుతున్న పోలీసులకు సన్మానం,









**ఉప్పల్,జూలై1,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో పదవి విరమణ పొందిన ఎస్సైలు షేక్ చాంద్ పాషా, ఎన్ బుగ్గయ్య అదేవిధంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వెళ్లిన ఎస్సై మాధవరెడ్డి హనుమాన్ నాయక్ లకు సన్మానం చేయడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో ఉప్పల్ జోన్ డిసిపి సురేష్ కుమార్ ఐపీఎస్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఏసిపి వెంకట రెడ్డి ఎస్ హెచ్ ఓ రామలింగారెడ్డి డిఐ రవికుమార్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తలకొండపల్లిలో ఘనంగా 'జాతీయ వైద్యుల దినోత్సవం'



**తలకొండపల్లి జూలై01 (ప్రజాజ్యోతి)** సమాజంలో రోగుల ప్రాణాలు కాపాడుతూ,అహర్నిశలు సేవలు అందిస్తున్న వైద్యుల పాత్ర వెలకట్టలేనిదని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ పేర్కొన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే) సందర్భంగా బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఆర్‌ఎంపీల సంఘం అధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆర్‌ఎంపీ డాక్టర్లకు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు.కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన తీరును ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.వైద్యులు భగవంతుడితో సమానమని,వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల ఆర్‌ఎంపీల సంఘం అధ్యక్షులు తుమ్మ రమేష్,ఆర్‌ఎంపీ డాక్టర్లు రవి నాయక్,ప్రసాద్,పాండు,సత్యం,లక్ష్మయ్య ,ప్రభాకర్ ,మాణిక్యం,కృష్ణ,శివకుమార్,మహేందర్ ,రామకృష్ణ,శేఖర్,జంగయ్య,రాజు,శారద తదితరులు ఉన్నారు.

# కాలేజీ విద్యార్థిని చేతిలోని మొబైల్ లాక్కెళ్లిన దుండగులు

**మొయినాబాద్ : జూలై 1 (ప్రజా జ్యోతి)** జీబీఐటి కాలేజ్ సమీపంలో ఓ విద్యార్థిని చేతిలో ఉన్న మొబైల్ ఫోన్‌ను గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి లాక్కెళ్లిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితురాలు మేకల సుప్రియా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 1న సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో సుప్రియా జీబీఐటి కాలేజీ నుంచి చదువు పూర్తిచేసుకుని బయటకు వచ్చి నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుంచి స్కూటీపై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె చేతిలో ఉన్న రెడ్‌మీ నోట్ 10 మొబైల్ ఫోన్‌ను ఒక్కసారిగా లాక్కొని అండాపూర్ గ్రామం వైపు రోడ్డుమార్గంలో వేగంగా పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ నిందితులను గుర్తించే దిశగా దర్యాప్తు చేపట్టారు. స్థానికులను అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

# ఎస్ ఐ ఆర్ ఫారాల పంపిణీలో శ్రీధర్ గౌడ్ పాల్గొనడం

లొత్‌కుంట, లక్ష్మీనగర్‌లో ఎస్ ఐ ఆర్ ఫారాల పంపిణీ



**అల్వాల్, జూలై 1 ప్రజా జ్యోతి** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని లొత్‌కుంట, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు ఎన్. శ్రీధర్ గౌడ్ పాల్గొని ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసి, అవసరమైన పత్రాలతో ఫారాలను నిర్ణీత గడువులోపు సమర్పించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓ నిర్మల, సుభాష్, నవీన్, అరవింద్, రాజు, సెందిల్, రాకేష్, ప్రదీప్, సాయితో పాటు పలువురు బీఎల్‌ఏలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అవసరమైతే దీనిని మరింత పత్రికా శైలిలో లేదా పెద్ద దినపత్రిక స్థాయిలో కూడా రూపొందించగలను.

# ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తరలింపు.. గ్రామ పాలన అధికారి ఫిర్యాదు

అనుమతులు లేకుండా జేసీబీ, ట్రాక్టర్లతో మట్టి విక్రయం చేస్తున్నారన్న ఆరోపణ

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**మొయినాబాద్ :జూలై 1 (ప్రజా జ్యోతి)** కనకమామిడి గ్రామంలోని ప్రభుత్వ భూమి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలించి విక్రయిస్తున్నారని గ్రామ పాలన అధికారి అబ్దుల్ అజీజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కనకమామిడి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 510లో ఉన్న ప్రభుత్వ భూమి నుంచి హరి, ప్రభాకర్‌తో పాటు మరికొందరు వ్యక్తులు జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో భారీ ఎత్తున మట్టిని తవ్వి తరలిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత శాఖల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వి విక్రయించడం వల్ల ప్రభుత్వ ఆస్తికి నష్టం జరుగుతోందని గ్రామ పాలన అధికారి ఆరోపించారు. అబ్దుల్ అజీజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు జరిగినాయా, సంబంధిత వ్యక్తులకు అనుమతులు ఉన్నాయా అనే అంశాలపై విచారణ కొనసాగుతోంది. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# సాయినగర్ ప్రజా సమస్యల పరిష్కారానికి మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హామీ



**అల్వాల్, జూలై 1 ప్రజా జ్యోతి** అల్వాల్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి స్థానికుల సమస్యలను స్వయంగా పరిశీలించారు. యాదగిరితో కలిసి కాలనీలో పర్యటించిన ఆమె మురుగు కాలువలు మూసుకుపోవడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు, ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మల కత్తిరింపు అవసరం, వర్షపు నీరు నిల్వ ఉండడం, కమ్యూనిటీ హాల్ శిథిలావస్థలో ఉండటం వంటి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, సమస్యలన్నింటినీ సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రాధాన్య క్రమంలో పరిష్కరించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు అనిల్, సుజాత, జార్జ్‌తో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.ఇది మీడియం పత్రికలకు అనువైన వార్తా శైలిలో రూపొందించబడింది. మరింత ఆకర్షణీయమైన, రాజకీయ వార్తా శైలిలో కూడా తయారు చేయగలను.

# ఘనంగా అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి జూలై01 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు ముకురాల అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.అశోక్ గౌడ్ తన జన్మదినం సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.అనంతరం ఎంపి,ఎమ్మెల్యే అశోక్ గౌడ్‌కు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి,పవన్ వాల్మీకి,ఏదుల శరత్,మల్లేష్ గౌడ్,తేజ,తదితరులు పాల్గొన్నారు.

# దేవుని పడకల్ గ్రామంలో ఘనంగా 'జల మహోత్సవం'



**తలకొండపల్లి జూలై01 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ ఆధ్వర్యంలో జల మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్,మిషన్ భగీరథ ఏ.ఈ ప్రణీత్‌లు మాట్లాడుతూ...గ్రామాల్లో మిషన్ భగీరథ నుండి వచ్చేటటువంటి నీటిని మాత్రమే త్రాగాలని,ఆర్ఓ ప్లాంట్ వాటర్ లో సరైన లవణాలు మరియు పోషక విలువలు ఉండవు కాబట్టి మిషన్ భగీరథ నీరు త్రాగి ఆరోగ్యాంగా ఉండాలని ప్రజలకు తెలిపారు.వర్షాకాలంలో కూడ నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని నీటిని వృధా చేయరాదని చెప్పారు.నీటిని కూడా పరీక్ష చేయడం జరిగిందని గ్రామంలో నీరు ఎలావస్తుంది ఎంత మంది మిషన్ భగీరథ నీరును త్రాగుతున్నారని గ్రామ మహిళలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి కె. నరేష్ గౌడ్ వార్డుసభ్యులు స్వామి గౌడ్,కడమోని రాము,అంబటి లక్ష్మయ్య,కానుగుల మాధవి మల్లేష్,రాజమోని లక్ష్మయ్య,మద్దూరి మాధవి మహేష్,రాజమోని మంజుల శ్రీనివాస్,మరియు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ మహిళలు మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వామ పక్ష పోరాటాలతోనే ఉపాధి హామీ చట్టం ఏర్పాటు

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

వ్యకాసం రాష్ట్ర సహాయ కార్యదర్శి జగన్

విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని నిరసన

నిర్ణయం మార్చుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం




**యాచారం, జులై 01 (ప్రజాజ్యోతి):** వామపక్ష పోరాటాల ఫలితంగా గ్రామీణ పేదలకు వందరోజుల ఉపాధి హామీ పథకం ఏర్పడిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జగన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని జూలై 1 నుంచి తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని బుధవారం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూపాల్ జగన్ మాట్లాడారు. . ఉపాధి హామీ చట్టంతో పేద ప్రజలు ఉపాధి పొందుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ను నిర్వీర్యం చేసేలా కుట్ర పన్నుతోందన్నారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి వికసిత భారత్ గ్యారంటీ రోజ్ గార్ అభిజిత్ మిషన్ రూరల్ పేరు మార్చిందన్నారు. విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు ప్రజాసంఘాలను ప్రజాతంత్ర వాదులను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆడుకుంటూ బిల్డింగ్‌పై నుంచి పడి బాలుడి మృతి

మాల్కాపూర్‌లో విషాదం.. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి



**చేవెళ్ల జూలై 01 (ప్రజా జ్యోతి):** ఆడుకుంటూ ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కిందపడి ఓ బాలుడు మృతి చెందిన ఘటన చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మాల్కాపూర్‌లో విషాదాన్ని నింపింది. మాల్కాపూర్‌కు చెందిన శేరి సురేందర్‌రెడ్డి, శేరి శ్రీజ దంపతుల కుమారుడు శేరి సాయి ప్రియాంశ్‌రెడ్డి (5) ఆడుకుంటూ బిల్డింగ్ పైనుంచి కిందపడ్డాడు. తీవ్ర గాయాలైన బాలుడిని వెంటనే స్థానిక పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఘటనపై స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# చైర్‌పర్సన్‌పై కౌన్సిలర్ ఆగ్రహం



**శామీర్ పేట్, జూలై 01,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కమటం శిరీష కృష్ణారెడ్డిపై కౌన్సిలర్ గాదె వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేయడం ఎంతవరకు సమంజసం అని ఓ ప్రకటనలో ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగితే మందలించడం జరిగిందని, అయినా కానీ చైర్పర్సన్ ప్రవర్తనలో ఏమాత్రం ఎలాంటి మార్పు లేకుండా పోతుందని ఆవేదన చెందారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం అయితే ఊరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఇకనైనా తమ తమ వార్డులలో జరిగే కార్యక్రమాలపై స్థానిక కౌన్సిలర్లను సంప్రదించి చైర్పర్సన్ శిరీష మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తే బాగుంటుందని సూచించారు. కాదని ఇలానే వ్యవహరిస్తే జరగబోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు.

# హామీ ఇచ్చారు.. ఆచరణలో చూపించారు!

- ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి
- ఎన్నికల మాటకు కట్టుబాటు.. రూ.25 వేల సాయం అందజేత



**చేవెళ్ల జూలై 01(ప్రజా జ్యోతి):** ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చేవెళ్ల మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వార్డులోని ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం అందించారు. చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో 15వ వార్డుకు చెందిన వడ్ల అరుణపూర్ణాదేవి, నరసింహులు చారి కుమార్తె వివాహ ఖర్చుల నిమిత్తం రూ.25 వేల సాయాన్ని బుధవారం వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా శైలజ ఆగిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. తన వార్డులోని ఆడబిడ్డల వివాహాలకు తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు.

ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని గౌరవిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తానన్నారు. ప్రజా సేవకు ఎప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు.

ఇచ్చిన హామీని నెరవేర్చిన కౌన్సిలర్‌ను వార్డు ప్రజలు అభినందించారు.

# ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నేత అంబటి ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**కొత్తూర్ జులై 01 (ప్రజా జ్యోతి)** అందరినీ కలుపుకొని పోయే నాయకుడిగా,జననేతగా పేరు తెచ్చుకున్న కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని కొత్తూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా కార్యకర్తలు అంబటి ప్రభాకర్‌ను భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన చేత కేక్ కట్ చేయించారు.పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఆయనకు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. అంబటి ప్రభాకర్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ, నిరంతరం కార్యకర్తలకు అండగా నిలిచే గొప్ప మనసున్న నాయకుడని కొనియాడారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతిని ఘనంగా సన్మానించిన బేగరి రాజు

వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఈడీ పద్మావతి

అంబేద్కర్ చిత్రపటం, రాజ్యాంగ పీఠికను బహుకరించిన ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు



**మొయినాబాద్ :జూలై 01 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) శ్రీమతి పద్మావతిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు బేగరి రాజు, కొంకాని విజయ్ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, భారత రాజ్యాంగ పీఠికతో పాటు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఈడీ పద్మావతి మాట్లాడుతూ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆమె సూచించారు. సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు బేగరి రాజు, కొంకాని విజయ్ కుమార్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న అధికారులను ప్రోత్సహించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఈడీ పద్మావతికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ గిరి, కుమార్, కుమ్మరి శ్రీనివాస్, ఉప్పరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్‌లో ప్రజలకు 'సర్' పై అవగాహన కల్పిస్తున్న బిజెపి నాయకులు



**తలకొండపల్లి జూలై01 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పారదర్శకంగా చేపట్టాలని దినిపై ప్రజలకు బిఎల్ఓలు పూర్తిగా అవగాహన కల్పించాలని బిజెపి నాయకులు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల గుర్తింపు మరియు అక్రమ ఓట్ల తొలగింపు 'సర్' కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది.పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే ధ్యేయంగా జరుగుతున్న ఈ డ్రైవ్‌లో బుధవారం బీజేపీ నాయకులు,కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వెల్జాల్ గ్రామంలోని బిఎల్ఓ చంద్రకళ,స్థానిక బీజేపీ నాయకులు సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అయిల్ శ్రీశైలం గౌడ్,వెంకటయ్య,మహ్మద్ సాదక్ అలీ,సుదర్శన్,తిరుమని రాఘవేందర్ గౌడ్,సుదర్శన్ రెడ్డి,రాము,మరియు అయిల్ రాఘవేందర్ గౌడ్ లు పాల్గొని సర్ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా,అదే సమయంలో నకిలీ మరియు అక్రమ ఓట్లను పూర్తిగా తొలగించేలా బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయపథంలో నడిపిస్తున్నట్లు నాయకులు తెలిపారు.ఓటర్లు అందరూ తమ వివరాలను సరిచూసుకోవాలని ఈ ప్రక్రియకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు..

# యెన్కెపల్లి వార్డులో వెలగని వీధి దీపాలు.. చీకట్లో ప్రజల జీవనం

**వీధి కుక్కల బెడదతో భయాందోళన.. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ప్రజా సమస్యలపై కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు స్పందించాలని స్థానికుల విజ్ఞప్తి**

**మొయినాబాద్ : జూలై 1 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి వార్డులో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు పూర్తిగా చీకటిగా మారడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు రాత్రి సమయంలో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల కథనం ప్రకారం, వార్డు కౌన్సిలర్ ఎన్నికై చాలా కాలం గడిచినా వీధి దీపాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. ఇప్పటికైనా వార్డులో పనిచేయని వీధి దీపాలను మరమ్మతు చేసి, అవసరమైన చోట కొత్త ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ఇక యెన్కెపల్లి వార్డులో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులపై దాడి చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వీధి దీపాలు లేకపోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రమవుతోందని పేర్కొన్నారు.

వీధి దీపాల సమస్య, వీధి కుక్కల నియంత్రణ వంటి ప్రజా సమస్యలను మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు అత్యవసరంగా పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని, యెన్కెపల్లి వార్డుకు అవసరమైన మౌలిక




సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు. త్వరితగతిన స్పందించి సమస్యలను పరిష్కరిస్తే ప్రజలకు ఉపశమనం కలుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు,

# కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే విబిజీ రామ్ జి చట్టం

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య**

**విబిజి రాంజీ చట్టానికి నిరసనగా గ్రామాల్లో ర్యాలీలు**




**యాచారం, జులై 01 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిన నేపథ్యంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య ఆధ్వర్యంలో సింగారం, కొత్తపల్లి, చింతపట్ల, మేడిపల్లి, నందివనపర్తి, మంతన్ గౌరెల్లి, చౌదర్ పల్లి, మాల్ గ్రామాలల్లో నిరసన ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ పేద కూలీల జీవనాధారాన్ని దెబ్బతీస్తుందన్నారు. ఎర్రజండా పోరాటం పలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని, గ్రామీణ పేద ప్రజల ఆకలి తీరుస్తున్న చట్టాన్ని బిజెపి కుట్రబుద్ధితో రద్దు చేస్తుందన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేలా విబిజి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కొత్తగా తీసుకొచ్చిన వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. నిరసనలో నాయకులు కే జగన్, ఏ నరసింహ సిహెచ్ సత్యం, ఎం ,జంగయ్య, లాజర్, చందు తదితరులు ఉన్నారు.

# అల్లాపూర్ లో కొనసాగుతున్న సర్ సర్వే

**-ఓటు హక్కును కాపాడుదాం గ్రామ సర్పంచ్ వడ్డె పెద్ద చెన్నప్ప**



**తాండూరు జులై 1 ప్రజా జ్యోతి :-** అల్లాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డె పెద్ద చెన్నప్ప పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు స్వయంగా ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించిందని చెప్పారు. స్థానికంగా ఇంటింటికి వచ్చి ఓటర్ వయోజనులకు బి ఎల్ వో లు అందజేసిన రెండు ఫారాలను పూర్తి చేసి సరైన ఆధారాలను కూడా సమర్పించాలని కోరారు. ఒకరికి ఒక ఓటు అనే నినాదం ప్రస్తుతం జరిగే ఓటర్ల జాబితా సర్వేతో పూర్తి అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ ఎల్లమ్మ, బిఎల్ఏ నర్సిములు (బిఆర్ ఎస్ ), కారోబర్ యాదగిరి గౌడ్, కాంగ్రెస్ నాయకుడు రహీమ్ స్థానిక ప్రజలు ఉన్నారు.

# గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**-మురుగునీటి కాలువలను పరిశీలిస్తున్న సర్పంచ్**



**తాండూరు జులై 1 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచు వడ్డే పెద్ద చెన్నప్ప మురుగునీటి కాలువల మరవదు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఈ మురుగునీటి కాలువలో పేరుకుపోయిన ఇసుక దిమ్మెలతో వరద నీరు రోడ్లపైకి వస్తుందని చెప్పారు. మురుగు కాలువలో పేరుకుపోయిన ఇసుక మట్టిని తీసివేయడంతో వరద నీరుతో పాటు మురుగునీటి ప్రవాహం ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగుతుందని చెప్పారు. ఇప్పటికే ఎస్సీ కాలనీలో మురుగునీటి కాలువ నిర్మించడంతో కాలనీవాసులకు ఇబ్బంది తొలగిపోయిందని చెప్పారు. సర్పంచ్ తో పాటు పలువురు గ్రామ ప్రజలు దళితులు ఉన్నారు.

# విదేశీ విద్యా పథకం దరఖాస్తు గడువు జూలై 15 వరకు పొడిగింపు

**- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం. సుధీర్**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 01( ప్రజా జ్యోతి) :** విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే పేద మైనారిటీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ప్రతిష్టాత్మకమైన ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం (స్ప్రింగ్ సీజన్--2026) దరఖాస్తు గడువును జూలై 15 వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం. సుధీర్ తెలిపారు. ఈ పథకం కింద ఉపకార వేతనం పొందాలనుకునే విద్యార్థులు 2026 జనవరి 1 నుండి జూన్ 30 మధ్య ప్రభుత్వం గుర్తించిన విదేశీ విశ్వవిద్యాలయాలలో ప్రవేశం పొందినవారై ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులు షష్.వశ్రీఖఅస్త్రుఖఋవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పథకానికి సంబంధించిన విద్యార్హతలు, దరఖాస్తు చేసుకునే దేశాల జాబితా, ఎంపిక విధానం వంటి పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనపు వివరాల కోసం కలెక్టరేట్‌లోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం (ఎస్ 16) ను సంప్రదించవచ్చన్నారు. అర్హులైన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరారు.

# రాంచందర్ రావు విజన్ తో తెలంగాణలో బిజెపి బలపడుతోంది

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**



**శేరిలింగంపల్లి,జూలై 01 (ప్రజాజ్యోతి):** తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఎన్. రామచందర్ రావు బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య. ఈ సందర్భంగా రాంచందర్ రావు ని శాలువాతో సన్మానించిన ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎమ్మెల్సీ కొమరయ్య. ఈ ఏడాది ఒక స్పష్టమైన విజన్ తో పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడంలో, ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఎమ్మెల్సీ కొమరయ్య అయన నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ మరింత శక్తివంతంగా ఎదగడం ఖాయం వచ్చే గ్రేటర్ ఎన్నికలతో పాటు 2028 ఎన్నికల్లో పార్టీ విజయపథంలో ముందుకు తీసుకెళ్లేలా రాంచందర్ రావు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి అని ఎమ్మెల్సీ కొమరయ్య అన్నారు.

# రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఆసిఫ్ ఆలీని కలిసిన గుజ్జారి రాఘవేందర్



**తలకొండపల్లి జూలై01 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా ఇటీవల నియమితులైన రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి.ఆసిఫ్ అలీని తలకొండపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,బీసీ జేఏసీ మండల అధ్యక్షులు గుజ్జారి రాఘవేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుజ్జారి రాఘవేందర్ మాట్లాడుతూ..వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు,రాష్ట్రానికి ఉన్నతమైన సేవలను అందించి పదవికి వన్నె తేవాలని కోరారు.రాబోవు కాలంలో మరింత ఉన్నత పదవులను అలంకరించి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి, జూలై 01 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల శ్రీ ధర్మశాస్త్ర



అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగి నియోజకవర్గం మరియు వికారాబాద్ జిల్లా ప్రజలందరూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని, ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు, శాశ్వత చైర్మన్ పాలాది శ్రీనివాస్ గుప్తా అలాగే ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రపాల్గొన్నారు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాంచందర్ రావు గారి విజన్ తో తెలంగాణలో దీజ్రీు బలపడుతోంది



- ఉపాధ్యాయ మీూజ మల్క కొమరయ్య
- తెలంగాణ భారతీయ జనతా పార్టీ (దీజ్రీు) అధ్యక్షుడిగా ఎన్. రామచందర్ రావు గారు బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసిన ఉపాధ్యాయ మీూజ మల్క కొమరయ్య
- ఈ సందర్భంగా రాంచందర్ రావు గారిని శాలువాతో సన్మానించిన ప్రత్యేక అభినందనలు తెలిపిన మీూజ కొమరయ్య
- ఈ ఏడాది ఒక స్పష్టమైన విజన్ తో పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడంలో, ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు - మీూజ కొమరయ్య
- అయన నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ మరింత శక్తివంతంగా ఎదగడం ఖాయం
- వచ్చే గ్రేటర్ ఎన్నికలతో పాటు 2028 ఎన్నికల్లో పార్టీ విజయపథంలో ముందుకు తీసుకెళ్లేలా రాంచందర్ గారియ్ ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి - మీూజ కొమరయ్య

# నిరుపేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్

**- తలకొండపల్లి మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్ రెడ్డి**



**తలకొండపల్లి జులై01 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పాటునందిస్తుందని బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్ర శేఖర్ రెడ్డి,గట్టుఇప్పలపల్లి మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్యలు పేర్కొన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఇట్యాల మనోజ్ఞ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు.అనంతరం సిఎంఆర్ఎఫ్ కోసం ప్రైవేటు ఆసుపత్రి బిల్లులతో కలిపి ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డికి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి బాధితులు బిల్లులు అందజేయడం జరిగింది.బుధవారం లబ్ధి దారులు ఇట్యాల మనోజ్ఞకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.32,500 రూపాయలు మంజూరు చేయబడింది.ఈ సందర్భంగా లబ్ధి దారిని తండ్రి ఇట్యాల రవీందర్‌కి రూ.32500 వేల రూపాయల సిఎంఆర్ఏప్ చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు,ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య,మండల కృష్ణయ్య,అశోక్ గౌడ్,జోలం విజేందర్,శ్రీశైలం,సాధిక్,అనంతరాములు,కొండల్,యాదయ్య,బొంబాయి రాజు,మల్లేష్,మాధవచారీ,శరత్ చంద్ర ,లింగం యాదవ్, ప్రవీణ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు భద్రత పునరుద్ధరించాలి

**- ఆలూరు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్**



**చేవెళ్ల జూలై 01 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు తగ్గించిన భద్రతను వెంటనే పునరుద్ధరించాలని ఆలూరు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ భద్రత తగ్గింపు రాజకీయ కక్షసాధింపులో భాగంగానే కనిపిస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకను అణిచివేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. గురుకుల విద్యాసంస్థల కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వేలాది మంది పేద విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించి, వారిని డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలుగా ఎదిగేలా కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల్లో గుర్తింపు ఉన్న నాయకుడికి తగిన భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని విజయ్‌కుమార్ అన్నారు. రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రభుత్వం వ్యవహరించి వెంటనే భద్రతను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై రాజకీయ పార్టీలతో ఆర్డీఓ కీలక సమావేశం

### గణన పత్రాల పంపిణీ, డిజిటైజేషన్ ప్రక్రియలో సహకరించాలని పార్టీలకు విజ్ఞప్తి



**పరిగి జూలై 01 (ప్రజా జ్యోతి):** 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ), వికారాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) వాసుచంద్ర బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమం పురోగతిని సమీక్షిస్తూ, గణన పత్రాల పంపిణీ, సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియలపై పార్టీల నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో బీఎల్వోలు నిర్వహిస్తున్న గణన పత్రాల పంపిణీ కార్యక్రమానికి సహకరించి, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

గణన పత్రాలను సకాలంలో పూర్తి చేసి సమర్పించేలా ఓటర్లను ప్రోత్సహించాలని, అనంతరం వాటిని డిజిటైజేషన్ చేసి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితాను నవీకరిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియలో ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో తహశీల్దార్ వెంకటేశ్వరి, డిప్యూటీ తహశీల్దార్ జి. విజయేందర్, రెవెన్యూ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు మరియు ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

**గణన పత్రాల పంపిణీ వివరాలు..**

54- పరిగి 88.36 శాతం గణన పత్రాల పంపిణీ పూర్తి అయిందని, గండీడ్ మండలంలో 100 శాతం పంపిణీ చేయడంతోపాటు మొత్తం 2.44 లక్షల ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

జూలై 1 సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం, నియోజకవర్గంలోని మొత్తం 2,76,260 మంది ఓటర్లకు ముద్రించిన గణన పత్రాల్లో 2,44,101 పత్రాలను పంపిణీ చేయగా, ఇది 88.36 శాతం పంపిణీ పూర్తి అయిందని అధికారులు తెలిపారు.

మండలాల వారీగా పరిశీలిస్తే గండీడ్ మండలం 100 శాతం గణన పత్రాల పంపిణీ పూర్తి చేసి మొదటి స్థానంలో నిలిచింది. ఈ మండలంలో 32,558 మంది ఓటర్లకు సంబంధించిన అన్ని గణన పత్రాలు పంపిణీ చేశారు. చౌడాపూర్ మండలంలో 93.69 శాతం, దోమ మండలంలో 90.54 శాతం, కుల్కచర్ల మండలంలో 88.20 శాతం, పూడూర్ మండలంలో 85.70 శాతం, మొహమ్మదాబాద్ మండలంలో 85.35 శాతం పంపిణీ పూర్తైంది. నియోజకవర్గ కేంద్ర మండలమైన పరిగి లో మొత్తం 58,815 గణన పత్రాల్లో 48,032 పత్రాలు పంపిణీ చేయగా, 81.67 శాతం పంపిణీ నమోదైంది. మిగిలిన గణన పత్రాలను కూడా త్వరితగతిన పంపిణీ చేసి ప్రక్రియను పూర్తి చేయడానికి ఎన్నికల సిబ్బంది క్షేత్రస్థాయిలో చర్యలు కొనసాగిస్తున్నారు.

# భారీ వాహనాలను నిలిపివేయాలి

### విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు
### ఉదయం,సాయంత్రం వేళలో విద్యార్థుల రాకపోకలకు ఆటంకం
### తాండూర్ డిఎస్పి కి వినతి పత్రం సమర్పించిన పి ఆర్ టి యు సంఘం
### సానుకూలంగా స్పందించిన తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య




**తాండూరు జులై 1 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్న వాహనాల రాకపోకలతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పిఆర్ టియు టిఎస్ (ఉపాధ్యాయ సంఘం )తాండూర్ శాఖ ఆధ్వర్యంలో తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం తాండూరు మండల అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి లు మాట్లాడుతూ తాండూర్ పట్టణం నుండి మల్కాపూర్, కరన్ కోట్ వెళ్లే మార్గంలో భారీ వాహనాలతో పాటు ఇతర వాహనాలు, ముఖ్యంగా నాపరాతితో వస్తున్న ట్రాక్టర్లు అత్యంత వేగంగా వెళుతున్నాయని గుర్తు చేశారు. దీంతో విద్యార్థులు ఉద్యోగస్తులకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని వివరించారు. ఇట్టి వాహనాలు వెళ్లే సమయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజు గతంలో వలె ఉదయం 8 గంటల నుండి 9:30 గంటల వరకు అలాగే సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు గౌతాపూర్, తాండూరు పట్టణానికి ఇరువైపులా వాహనాలను నిలిపివేయాలని కోరామని చెప్పారు. దీంతో సానుకూలంగా స్పందించిన తాండూరు డీస్పీ నర్సింగ్ యాదయ్య పాఠశాలలకు విద్యార్థులు వెళ్లే సమయంలో వాహనాలను నిలిపివేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. అదేవిధంగా కరన్ కోట్ ఎస్సై వినోద్ కు పీఆర్టీయూ టిఎస్ తాండూరు శాఖ తరుపున వినతిపత్రం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇట్టి కార్యక్రంలో ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు బకారం జైపాల్ రెడ్డి,జొన్నల వినోద్ కుమార్,పట్లోళ్ళ పురషోతం రెడ్డి, నాగప్ప,దాదాపూర్ రవి కుమార్,యాదయ్య,హుస్సేన్, సంగమేశ్,ఎం. రమేష్, రాకేష్, శాంతు,భానుప్రకాష్ నాగరాజ్ సార్ బాలరాజ్, నారాయణ్ రెడ్డి,యూసుఫ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోర్ బోలి భాషకు 8వ షెడ్యూల్ హోదా వచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుంది: ఎల్‌హెచ్‌పీఎస్





### కొడంగల్‌లో నగరాబేరి 30వ ఆవిర్భావ సభ -- ఎస్టీ రిజర్వేషన్ల పెంపు, తాండాల అభివృద్ధి సహా పలు డిమాండ్లు

**పరిగి, జూలై 01 (ప్రజాజ్యోతి):** ఎస్టీ లంబాడీల మాతృభాష అయిన గోర్ బోలిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) నాయకులు స్పష్టం చేశారు. అవసరమైతే న్యూఢిల్లీలోని జన్తర్‌మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. బుధవారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ఎల్‌హెచ్‌పీఎస్ నగరాబేరి 30వ ఆవిర్భావ సభ సందర్భంగా సంస్థ జెండాను జాతీయ, రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు. అనంతరం కొడంగల్‌లోని కేవీఎస్ మురారి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సభలో జాతీయ అధ్యక్షుడు దాస్‌రాం నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేందర్ పవార్, బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్, ర్రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా వారు ఎస్టీలకు కేంద్ర స్థాయిలో 7.5 శాతం రిజర్వేషన్‌ను జనాభా ప్రాతిపదికన 14 శాతానికి పెంచాలని, తెలంగాణలో అమలులో ఉన్న 10 శాతం ఎస్టీ రిజర్వేషన్‌ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న బంజారాలను ఒకే ఎస్టీ జాబితాలో చేర్చాలని, తాండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి తండా డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.

అలాగే లావాణి, సీలింగ్, పోడు భూములను సాగు చేస్తున్న ఎస్టీలకు పూర్తి హక్కులతో పట్టాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం ఎస్టీలకు 100 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో కొడంగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శంకర్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్, రాష్ట్ర యువనాయకులు బాపల్లి సంతోష్ నాయక్, జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సమ్మయ్య నాయక్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాలు నాయక్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి వాసు నాయక్ తోపాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారం స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, జూలై 01 (ప్రజా జ్యోతి):** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి బుధవారం తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లిన బూత్ లెవల్ అధికారి మహేందర్ ఫారాన్ని అందజేశారు.

ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి అర్హులైన ఓటరు సహకరించాలని కొప్పుల మహేష్ రెడ్డి సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి నిర్ణీత గడువులోపు సంబంధిత అధికారులకు అందజేయాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని అవసరమైన సవరణలు చేయించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 13 వ వార్డు కౌన్సిలర్, మీర్ తాహేర్ అలీ, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక శాఖ అధికారులతో కలిసి లక్నాపూర్ ప్రాజెక్టును పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్



**పరిగి, జూలై 01 (ప్రజాజ్యోతి):**

పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టును పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పర్యాటక శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే లక్నాపూర్ ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక సదుపాయాలు, వినోద సౌకర్యాల కల్పనతో పాటు ప్రాంత అభివృద్ధికి అవసరమైన చర్యలపై చర్చించినట్లు తెలిపారు.

## సేవాలాల్ ఆలయ నిర్మాణానికి ఐదు లక్షల విరాళం

-డాక్టర్ సంపత్ కుమార్ కు కృతజ్ఞతలు చెప్పిన గిరిజనులు



**తాండూరు జులై 1 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాకుడు డాక్టర్ సంపత్ కుమార్ సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని నిర్మించడానికి ఐదు లక్షల విరాళం అందజేసినట్లు డాక్టర్ సంపత్ కుమార్ చెప్పారు. హైదరాబాద్ కు చెందిన కొందరు గిరిజనులు బుధవారం రోజు తాండూర్ పట్టణంలోని డాక్టర్ సంపత్ కుమార్ నివాసంలో కలిసిన గిరిజనులు హైదరాబాద్ ఎర్రగుంట తండా, ఇందిరమ్మ కాలనీ, కిస్మత్పూర్ లో నూతనంగా నిర్మాణం చేస్తున్న గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని నిర్మిస్తున్నామని గుర్తు చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన డాక్టర్ సంపత్ కుమార్ ఆలయం నిర్మాణం కోసం తన వంతుగా రూ5 లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో తాండూర్ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు,బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ కు గిరిజనులు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు థౌర్య నాయక్, గోపి నాయక్,దేశ్య నాయక్,విక్య నాయక్,రమేష్ నాయక్, హీరలాల్ నాయక్, గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.